12మంది సీఐల బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 26: మల్టీజోన్ పరిధిలో 12మంది సీఐలను బదిలీ చేస్తూ జోన్-1 ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఐజీపీ కార్యాలయంలో వెయింటింగ్ సీఐ బీ రాజేశ్వర్‌రావు సీఎస్‌బీ 3 రామగుండంకు, ఐజీపీ కార్యాలయంలో వెయింటింగ్‌లో ఉన్న సీఐల్లో టీ శ్రీధర్ సీఎస్‌బీ 4 రామగుండం, జీ అజయ్‌బాబు సైబర్‌క్రైమ్ రామగుండం, కే నాగేశ్వర్‌రావు డీఎస్‌బీ రాజన్న సిరిసిల్లకు, బీ కేశవ్ సీసీఎస్ 1 కేబీఎం ఆసిఫాబాద్‌కు ఎగ్జిటింగ్ వెకెన్సీగా ఆదేశాలు జారీ చేశారు.

రోడ్లు నిర్మించాలి

జూలపల్లి, ఆగస్టు 26 : పెద్దాపూర్‌లోని కుర్మపల్లెకు రెండు వైపులా సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతూ సోమవారం ఎలిగేడు మండలం శివపల్లిలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును కలిసి విజ్ఞప్తి చేశారు. పల్లెకు రెండు దిక్కుల మట్టి రోడ్లు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. దాదాపు 20 ఏండ్ల నుంచి మట్టి రోడ్లు వానా కాలంలో అధ్వాన్నంగా మారుతున్నాయని విన్నవించారు. చిన్నపాటి వర్షానికి బురదమయం అవుతున్నాయని తెలిపారు. ఇక్కడ పల్లె వాసులు రాజన్నల మల్లయ్య, రాజన్నల రాజలింగం, ఎల్లయ్య, లక్ష్మీరాజం,తిరుపతి, బైర కొమురయ్య, రాజన్నల శంకర్, శేఖర్, సతీశ్, అంజయ్య, ఏగుర్ల కుమారస్వామి, ఓరుగల తిరుపతి, తొంటి రమేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 26: ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలను కులాల వారీగా విడదీయొద్దని ఎస్ఎస్ఎంబీఎం మహాసేన జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. చలో ఢిల్లీ పోస్టర్లను సుల్తానాబాద్‌లో సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మగల్ల బాబు, కలువల జగన్, నిట్టూరి ప్రవీణ్, తాళ్లపల్లి మల్లేశ్, నిట్టూరి ఓదెలు, చిలుముల శ్రీనివాస్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

సాయం అందజేత

ధర్మారం,ఆగస్టు26: దొంగతుర్తి గ్రామానికి చెందిన కునారపు రాజు కుటుంబానికి మండల గంగపుత్ర సంఘం నాయకులు 6500, నిత్యావసర వస్తువులు మంగళవారం అందజేశారు. రాజు ఇటీవల జ్వరంతో మృతి చెందాడు. గంగపుత్ర సంఘం మండల అధ్యక్షుడు గు మ్ముల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మగ్గిడి ఆనంద్,సభ్యులు బోరె రూపేష్, బొల్లారపు గోపాల్, బోరె రాజమల్లు, మగ్గిడి నరేశ్ పరామర్శించారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పెద్దపల్లి కమాన్ : శ్రీగాయత్రీలో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

జ్యోతినగర్ : విశ్వభారతి పాఠశాలలో చిన్నారుల నృత్యప్రదర్శన

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 26 : శ్రీకృష్ణాష్టమి వేడుకలను జిల్లాలో సోమవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రలోని పాఠశాలలు, ప్రధాన కూడళ్లు, ఆలయాల ఆవరణల్లో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఉట్టి కొట్టే వేడుకలు జరిపారు. పాఠశాలల్లో చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో చిన్నారులు భక్తి గీతాలపై చేసిన నృత్యాలు అందర్ని ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులు ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ , కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దకల్వలలో

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 26: పెద్దకల్వలలో నిర్మాణం చేపట్టనున్న శ్రీ కృష్ణుడి విగ్రహం వద్ద యాదవ సంఘాల నాయకులతో కలిసి ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్ ప్రత్యేక పూజలు చేసి వేడుకలు ప్రారంభించారు. ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలేంద్ర రాములు యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్టు జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, నాయకులు నర్ల అంజయ్య యాదవ్, నర్ల పోల్ రాజు యాదవ్, అట్ల సాగర్ యాదవ్, నర్ల సాయికృష్ణ యాదవ్, పర్శ మహేశ్, జంగిలి వంశీ, పర్శ శంకర్, పర్శ సురేశ్, చిటవేన వినీత్ యాదవ్, బత్తుల లింగయ్య యాదవ్, కోట కొమురయ్య, నారాయణ దాస్ శ్రీనివాస్, సంతోష్ మానుక శ్రీనివాస్, గుండవేన స్వామి, నర్ల నరేందర్ యాదవ్, నర్ల మలికార్జున్ యాదవ్,నాంసాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఆగస్టు 26 : జూలపల్లిలోని 'జూపిటర్' ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో చిన్నారులు ఉట్టి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషాధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఇక్కడ కరస్పాండెంట్ అందె కుమారస్వామి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం,ఆగస్టు23: నర్సింగాపూర్‌లోని శ్రీ అభయ కృష్ణ ఆలయంలో చిన్నారులు ఉట్టి కొట్టారు. ఉట్టి కొట్టిన చిన్నారులకు ఆలయం తరపున నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. మండల కేంద్రంలోని సాందీపని ప్లే స్కూల్‌లో కరస్పాండెంట్ పూస్కూరు రామారావు, హెచ్ఎం పాములపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ధర్మారంలో పాత బస్టాండ్, బోయవాడతో పాటు పలు ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు26: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

విశ్వభారతిలో వేడుకలు

జ్యోతినగర్, ఆగస్టు 26: రామగుండం, ఎన్టీపీసీ పట్టణాలోని విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఆయా పాఠశాలల నిర్వాహకులు బందారపు యాదగిరిగౌడ్, ప్రవీణ్‌కుమార్, తిరుపతిగౌడ్, నోయల్ జోసెఫ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వాసవ్య విద్యాలయంలో...

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 26: రమేశ్ నగర్‌లోని వాసవ్య విద్యాలయంలో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ విక్రమ్ వర్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

శ్రీకృష్ణుని చిత్రపటంతో ఊరేగింపు

పాలకుర్తి, ఆగస్టు26: కన్నాల బొడగుట్టపల్లిలో శ్రీకృష్ణుని చిత్రపటంతో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సూరసమ్మయ్య, మల్కరామస్వామి, నాయకులు సంపగికుమార్, కొమెరె లక్ష్మణ్, బూర్ల శ్రీహరి, బుర్రరాజు, పండగు నాగిరెడ్డి, చెన్నారెడ్డి, గణపతి, తిరుపతి, దాసరి శంకరయ్య, మధునయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపిల్ కిడ్స్‌లో

కమాన్‌పూర్, ఆగస్టు 26 : మండలకేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో శ్రీకృష్ణుడి చిత్రపటం వద్ద పూజలు చేశారు. స్కూల్ ఆవరణలో ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, రజిత, జేబా పౌజియా, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో..

రామగిరి, ఆగస్టు 26: కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో సాయిబాబా దేవాలయంలోని శ్రీరామ సాయి కల్యాణ మంటపంలో వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలు, ఆట పాటలతో అలరించారు. ఉట్టి వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్‌బాబు, అనిల్‌కుమార్, రంజిత్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కేజీబీవీలో

ముత్తారం, ఆగస్టు 26: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రాధాకృష్ణుల వేషధారణలు, ఆటపాటలతో అలరించారు. కోలాటమాడుతూ సందడి చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ ఎస్‌వో కమల, టీచర్లు పాల్గొన్నారు.

పాలకుర్తి : కన్నాలలో శ్రీకృష్ణుని చిత్రపటంతో ర్యాలీ తీస్తున్న భక్తులు

ముత్తారం : కేజీబీవీలో వేడుకల్లో విద్యార్థినులు, టీచర్లు

జూలపల్లి సింగిల్ విండోలో నిర్వహిస్తున్న లైబ్రరీ

స్థలం చూపించరు.. భవనం నిర్మించరు..!

జూలపల్లి, ఆగస్టు 26 : జూలపల్లిలోని గ్రంథాలయానికి సొంత భవనం కరువైంది. దాదాపు పదేండ్ల నుంచి సింగిల్ విండో భవనంలో లైబ్రరీ కొనసాగతుంది. ఇందులో అరకొర వసతుల నడుమ పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో అప్పటి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవన నిర్మాణానికి రెండు విడుతలుగా రూ. 40 లక్షలు మంజూరు చేయించారు. జీపీ కార్యాలయం ఆవరణలో భవనం పనులకు 19 జూన్ 2018న అప్పటి మంత్రులు కడియం శ్రీహరి, ఈటెల రాజేందర్ కలిసి శంకుస్థాపన చేశారు. కొంతమంది బీజేపీ నాయకులు పనులు అడ్డుకోవడంతో వివాదస్పదమైంది. చాలాసార్లు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ దవాఖాన సమీపంలో స్థలాలు పరిశీలించారు. ఆరేండ్లు గడిచినా భవనం నిర్మించడానికి అనువైన స్థలం కేటాయించ లేదు. స్థలం ఎంపికలో అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, పాఠకులు మండిపడుతున్నారు. నిధులు మురిగిపోతున్నా ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. స్థలం కేటాయించి భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పెద్దపల్లిని సుందరంగా తీర్చిదిద్దుతా

పెద్దపల్లి టౌన్ : రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎమ్మెల్యే సీహెచ్ విజయ రమణారావు

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 26: పట్టణంలో సీసీ రోడ్లు, అంతర్గత రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని, డిజిటలైజేషన్‌కు కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్లు తుముల సుభాష్ రావు, పాగాల సోనీ-శ్రీకాంత్, ఎరుకల కల్పన-రమేశ్, భూతగడ్డ సంపత్, అధికారులు శివప్రసాద్, సతీశ్, రామోహ్మన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం..

ఓదెల, ఆగస్టు 26: గ్రామాల్లో మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. కనగర్తిలోని కేశవనగర్‌లో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, నాయకులు బైరి రవిగౌడ్, చొప్పరి రాజయ్య, పుప్పాల శంకర్, కే సదాశివ్, గుండేటి మధు, ఉడిగ సదయ్య, రమణారెడ్డి, కిశోర్ గౌడ్, మహేందర్, రమేశ్, సుధాకర్, వేల్పుల రవి, ఎండీ రఫీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME
★I, MOHAMMED MAHABOOB ALI, R/o. H.No. 3-65, Rudraram, Vemulavada, Rajanna Sircilla-505 402, TS, have Changed My Name to MAHABOB ALI.
NT-336769

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వెండి కిరీటాలు బహూకరణ

జూలపల్లి, ఆగస్టు 26 : మండలంలోని కుమ్మరికుంటలోని కోదండ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి వెండి కిరీటాలు బహూకరించడానికి దన్నమనేని రాణితిరుపతిరావు దంపతులు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో దాదాపు రూ. లక్షన్నర వెచ్చించి సీత, రాముడు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామికి నాలుగు వెండి కిరీటాలు తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కిరీటాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు కుంట రాజేశ్వర్‌రెడ్డి, కామ రాజు, యెల్లాల స్వామిరెడ్డి, పబ్బతి రమణ, దిడ్డి శంకరయ్య, కొండబత్తిని అశోక్ పాల్గొన్నారు.

సిరి చికిత్సకు రూ. 52వేల సాయం

జ్యోతినగర్, ఆగస్టు 6: ఎన్టీపీసీ పట్టణ పరిధిలోని జంగాలపల్లికి చెందిన కూనారపు పోశం వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె సిరికి రెండు కిడ్నీలు పాడైపోయాయి. వైద్య చికిత్సకు దాతల సాయం కోసం ఎదురు చూస్తుండగా గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన పిడుగు సతీశ్, రామగుండం ఏఆర్ కానిస్టేబుల్ కటుకు నాగయ్య, ట్రస్ట్ చైర్మన్ ప్రవీణ్ తమ వాట్సాప్ గ్రూప్ మిత్రబృందం సహకారంతో రూ. 52వేలు పోగు చేశారు. సోమవారం బాధిత కుటుంబానికి అందజేసి ఔదార్యం చాటుకున్నారు. రెండు కిడ్నీలు పాడైపోయిన ఆత్మస్థైర్యంతో ఇంటి వద్దనే ఉంటూ చదు వుకొని ఇంటర్ ఫలితాల్లో కళాశాల టాపర్‌గా నిలిచిన సిరికి భవిష్యత్ ఉండాలని దాతలు ఆకాంక్షించారు. ఇక్కడ హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్, పర్శ సదానందం, శేఖర్, మహేందర్, రమేశ్, శ్రీనివాసులు ఉన్నారు.

పని చేయని ట్రాఫిక్ సిగ్నల్స్

- నిర్వహణ తమదంటే తమది కాదంటున్న బల్దియా, పోలీస్ అధికారులు
- ఎక్కడా వెలగని లైట్లు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టని అధికారులు

గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై పని చేయని ట్రాఫిక్ సిగ్నల్స్

కోల్‌సిటి, ఆగస్టు 26: నగరంలో కొద్ది రోజులుగా ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదు. ఇక ఈ విషయఆనికి వస్తే నిర్వహణ బాధ్యతలు తమదంటే తమది కాదంటూ అటు నగర పాలక సంస్థ అధికారులు, ఇటు పోలీస్ అధికారులు తప్పించుకుంటున్నారు. పర్యవసానంగా ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్న సాంకేతిక లోపం తలెత్తినా నగరమంతా సిగ్నల్స్ పనిచేయడం లేదు. నిత్యం భారీ వాహనాల రాకపోకలతో రద్దీగా కనిపించే జాతీయ రహదారిపై ఎక్కడ కూడా ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడం లేదు. నగరంలో కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్మాణాలు దేవుడెరుగు ఉన్నవే పని చేయక వాహన చోదకులు ప్రయాణ సమయాల్లో అయోమయంలో ప్రమాదాలకు గురవుతున్నా , ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రైవేట్ ఏజెన్సీతో ఒప్పందం...

గత పాలక వర్గం హయాంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని 8 చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ బాధ్యతలు ఓ ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. అప్పటి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ నేతృత్వంలో సుమారు 20 ఏళ్ల పాటు సదరు ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకొని కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయడం మరిచిపోయారు. ట్రాఫిక్ సిగ్నల్ పటిష్టతకు రామగుండం పోలీసులు, కార్పొరేషన్ అధికారుల సమక్షంలో ట్రాఫిక్ కమిటీ కూడా నియమించారు. గతంలో రామగుండం కార్పొరేషన్ ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ బాధ్యతలు తీసుకున్నది. నగరంలో ఎక్కడైనా ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోతే బల్దియా నుంచి ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది మరమ్మతులు చేయించేవారు. అప్పుడు సిగ్నల్స్ సక్రమంగా పని చేశాయి. కానీ, ఇప్పుడేమో కార్పొరేషన్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. సిగ్నల్స్ నిర్వహణ బాధ్యత తమ పరిధి కాదంటూ పూర్తిగా చేతులెత్తేశారు. దీనితో కొద్ది రోజులుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా, రాజేశ్ థియేటర్, మున్సిపల్ టీ జంక్షన్, ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డు, మేడిపల్లి సెంటర్ తదితర ప్రాంతాల్లోని ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదు. దీనితో వాహనదారులు ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి. గోదావరిఖని బస్టాండ్ వద్ద గల ట్రాఫిక్ సిగ్నల్ పని చేయక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాజీవ్ రహదారి కావడంతో నిత్యం భారీ వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రాజేశ్ థియేటర్ వద్ద కూడా సిగ్నల్స్ పని చేయక ప్రమాదాలు పరిపాటిగా మారాయి. ఈ ప్రాంతంలో వివిధ కళాశాలలు ఉండడంతో నిత్యం విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. పదేళ్ల క్రితం అప్పటి మున్సిపల్ కౌన్సిల్ సమక్షంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు సమావేశం నిర్వహించి నగరంలో పది చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ కొత్తవి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొత్త వాటికి అతీగతి లేదు. ప్రస్తుతం ఉన్నవాటి నిర్వహణే ఇరు శాఖలకు భారంగా మారడం పలు ఆరోపణలకు తావిస్తున్నది.

చలాన్లపై ఉన్న శ్రద్ధ... ట్రాఫిక్‌పై ఉండదా?

ఇక నగరంలో కొద్ది రోజులుగా ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. వాహన చోదకులకు ట్రాఫిక్ చలాన్లు విధించడంలో చూపిస్తున్న శ్రద్ధ వాటి పనితీరుపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రోడ్లతోపాటు గల్లీల్లో కూడా మకాం వేసి వాహనదారుల ఫొటోలు కొట్టి చలాన్లు విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు సిగ్నల్స్ మరమ్మతులు చేయించడానికి డబ్బులు లేవా అంటున్నారు.

సమస్య పరిష్కరిస్తాం

పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. గత పాలక వర్గం హయాంలో ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణపై ఏలాంటి ఒప్పందం చేసుకున్నారో తెలియదు. ఆ ఏజెన్సీ వాళ్లను పిలిపించి మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటా. ప్రజలు ప్రయాణ సమయంలో సంయమనం పాటించి సహకరించాలి.

సీహెచ్ శ్రీకాంత్, కమిషనర్

బాధ్యతగా పని చేయండి

- సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు
- 10 మందికి కారుణ్య నియామక పత్రాల అందజేత

కారుణ్య నియామక పత్రాలు అందుకున్న వారితో ఆర్జీ-3 జీఎం

రామగిరి, ఆగస్టు 26: ప్రస్తుత పరిస్థితిలో సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించి బాధ్యతగా పని చేసినప్పుడే సంస్థలో గుర్తింపు లభిస్తుందని సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు అన్నారు. ఈమేరకు ఆర్జీ-3 ఏరియాలో 10 మంది డిపెండెంట్లకు సోమవారం తన కార్యాలయంలో కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ఉన్నత చదువులు చదివిన వారికి కూడా సింగరేణిలో ఉద్యోగాలు దొరకడం కష్టతరంగా ఉన్న పరిస్థితిలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన మీరంతా క్రమశిక్షణతో అధికారుల ఆదేశాలు పాటిస్తూ పని చేయాలని సూచించారు. సింగరేణి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. జీవితంలో స్థిరపడేందుకు మంచి అవకాశంగా భావించి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు వైవి రావు, కోట రవీందర్, అధికారులు శ్రీనివాస్, సుదర్శనం, సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

సిద్దిపేట వద్ద రోడ్డు ప్రమాదం..

- ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌కు గాయాలు
- హైదరాబాద్ యశోద దవాఖానకు తరలింపు

ధర్మారం,ఆగస్టు26: సిద్దిపేట వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మారం మండల కేంద్రానికి చెందిన ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాడె సూర్య నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. ఐదుగురితో కలిసి సూర్య నారాయణ హైదరాబాద్‌కు కారులో వెళ్తుండా సిద్దిపేటకు సమీపంతో ప్రమాదం జరిగిది. రాంగ్ రూట్‌లో ఎదురుగా వచ్చిన మరో కారు అతి వేగంగా ఢీకొట్టింది. కారు నడుపుతున్న సూర్య నారాయణ తీవ్రంగా గాయపడ్డారు. తల, పక్కటెముకులు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానలో ప్రాథమిక చికిత్స అందించారు. సమాచారం తెలుసుకున్న ధర్మారం వీఎస్ఎస్ మాజీ చైర్మన్ దేవి జనార్దన్ సిద్దిపేటకు వెళ్లి సూర్యనారాయణను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు.

సీతంపేటలో మెగా వైద్య శిబిరం

వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ముత్తారం, ఆగస్టు 26: మండలంలోని సీతంపేటలో మండల వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న వారి రక్తనమూనాలు సేకరించారు. శిబిరంలో సుమారు 120 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు తెలిపారు.ఎంపీడీవో సురేశ్, మాజీ సర్పంచ్ పులిపాక నగేశ్ పాల్గొన్నారు.

జిల్లాలో ఆర్యవైశ్య సంఘం భవనాన్ని నిర్మిస్తా

మంథని, ఆగస్టు 26: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ఆర్యవైశ్య సంఘం భవనాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు నలుమాసు ప్రభాకర్ తెలిపారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా నలుమాసు ప్రభాకర్ ఎన్నిక కాగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం మంథనిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి మహనీయుల విగ్రహాలతో పాటు తెలంగాణ అమరవీరుడు గుండా నాగరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవ సమితి నిర్వహణ కమిటీ ఏకగ్రీవం

మంథని, ఆగస్టు 26: గాంధీ చౌక్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 2024-2026 కాల పరిమితికి నిర్వహణ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా కొమురోజు చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా ఓల్లాల వెంకటేశ్వర్లు, రేపాల ఉమాదేవి, కార్యదర్శిగా పెండ్యాల రామ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా బండారి రాజేశం, ఓల్లాల అశోక్, ఆర్థిక కార్యదర్శిగా సిరిపురం రమేశ్, కార్యవర్గ సభ్యులుగా కొమురోజు వేణు, గుడిమళ్ల కుమార్, కొమురోజు మధ